TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :157 prajadivvs57@gmail. com గురువారం 30 ఏప్రిల్ 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

NO MORE MR. NICE GUY!



'ఇక మీదట అంత మంచివాడిగా ఉండను' అని ట్రంప్ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా-ఇరాన్‌ల మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన నెలకొన్న వేళ ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడింది.

## ఇకమీదట మంచోడిగా ఉండను

# బెంగాల్‌లో రికార్డు స్థాయి పోలింగ్

- మమత మళ్లీ 'దీదీ' అనిపిస్తుందా?
- టీఎంసీ వర్సెస్ బీజేపీ.. హోరాహోరీ పోరులో ఎగ్జిట్ పోల్స్ భిన్నాభిప్రాయాలు
- ముస్లిం ఓటర్లు, మహిళా సెంటిమెంట్ టీఎంసీకి బలం
- బెంగాలీ పౌరుషం విజయం సాధిస్తుందా?

2






## తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి


# గ్రీన్ సిగ్నల్

- 150 మీటర్ల ఎత్తున నిర్మాణం
- మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి!
- ముంపు వాటిల్లితే పరిహారానికి సిద్ధం..
- కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ అమలు దిశగా అడుగులు
- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇరిగేషన్ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరియు ఉన్నతాధికారులతో భేటీ అయిన సీఎం, బ్యారేజ్ నిర్మాణ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించారు. 150 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మిస్తే మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని, ఒకవేళ ముంపు వాటిల్లితే బాధితులకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీటి తరలింపు

మిగతా 2 లో

## రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు



బకాయిల చెల్లింపులకు వేయికోట్ల విడుదల ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

## హైదరాబాద్ మెట్రో ప్రభుత్వ పరం



వంద శాతం షేర్ల బదిలీ పూర్తి

వివరాలు 2వ పేజీలో

## పదో తరగతి ఫలితాల్లో

# బాలికలదే పైచేయి!

### రాష్ట్రంలో 95.1 శాతం ఉత్తీర్ణత నమోదు

మొదటి స్థానంలో ములుగు.. చివరన హైదరాబాద్

ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు


2




## 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి

# హ్యాట్రిక్ సాధిస్తాం

- బెంగాల్‌లో భయరహితంగా పోలింగ్
- విపక్షాల కోటలు బద్దలు కావడం ఖాయం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- హర్దోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే' ప్రారంభం



## పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

## అధికారం రావడం.. పోవడం రొటీన్

హామీలు గుప్పించి.. ప్రజలను మోసం చేస్తున్న రేవంత్

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కేసీఆర్ ఆనాడే హెచ్చరించారు

రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



.. వివరాలు 3లో

## జోరుగా ధాన్యం కొనుగోళ్లు



- 90 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం
- ఇప్పటికే మిల్లులకు 7 లక్షల మెట్రిక్ టన్నులు
- రైతులకు రూ. 323 కోట్ల చెల్లింపులు
- పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2




## విద్యార్థులకు శుభవార్త

స్కాలర్‌షిప్ బకాయిల విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి కీలక నిర్ణయం


పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశం

## హైదరాబాద్‌లో హైనెకెన్ గ్లోబల్ సెంటర్


ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

ఐటీ, ఫైనాన్స్ రంగాల్లో వేలాది మందికి ఉపాధి

76 వేల చదరపు అడుగుల్లో భారీ కార్యాలయం



2



# పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయి!

## రాష్ట్రంలో 95.1 శాతం ఉత్తీర్ణత నమోదు


### మొదటి స్థానంలో ములుగు.. చివరన హైదరాబాద్

**ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు**

తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

# హైదరాబాద్ మెట్రో ప్రభుత్వ పరం

**వంద శాతం షేర్ల బదిలీ పూర్తి**



**ప్రజానావ, హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ పరమైంది. ఎల్ అండ్ టీతో షేర్ల కొనుగోలు ఒప్పందం పక్రియ పూర్తయ్యింది. రూ.1,461.47 కోట్ల విలువైన వంద శాతం షేర్ల బదిలీ జరిగింది. ఈ ఒప్పందంపై హెచ్ఎంఆర్ఎల్ తరఫున ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ లిమిటెడ్ తరఫున డీకే సేన్, ఎల్అండ్‌టీ మెట్రోరైలు హైదరాబాద్ లిమిటెడ్ తరఫున కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు. వాస్తవంగా మార్చి 31ని మెట్రో స్వాధీన తేదీ అనుకున్నప్పటికీ.. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం మంజూరు ఆలస్యం కావడంతో గడువును ఏప్రిల్ 30కి పొడిగించారు. ఎల్ అండ్ టీ, మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ సంస్థ 2017 నవంబర్ నుంచి మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల నెట్‌వర్క్‌తో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-ఎను నిర్వహిస్తోంది. మెట్రోలో ప్రస్తుతం రోజుకు సుమారు 4.50 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఫేజ్-ఎను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్-ఎ, ప్రతిపాదిత ఫేజ్-ఎఎ నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, సేవల అమలు సులభతరమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

**బకాయిల చెల్లింపులకు వేయి కోట్ల విడుదల.. ఉత్తర్వులు జారీ**

ఇటీవల కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా తొలివిడతలో బుధవారం వేయికోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం రూ. 1000 కోట్ల నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు నిధుల విడుదల చేయటం జరిగింది. గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు రూ. 700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని రూ. 1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను సర్కార్ చెల్లించింది. దీంతో 2025 అక్టోబర్ వరకు బకాయిలను ప్రభుత్వం క్లియర్ చేసింది. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు ప్రతి నెల ఉద్యోగుల బకాయిల కోసం ప్రభుత్వం రూ.700 కోట్ల చొప్పున చెల్లిస్తూ వస్తోంది. ఏప్రిల్ బకాయిల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచింది. మిగిలిన ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే నెలకు వెయ్యి కోట్ల చెప్పున విడుదల చేస్తూ బకాయిలన్నింటీని క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను కూడా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చెల్లిస్తోంది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క రోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్ గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉపముఖ్యమంత్రి చొరవతో పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

సులభంగా ఉండటమే కాకుండా, నీటి లభ్యత కూడా పుష్కలంగా ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై ఇప్పటికే రూ. 11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు ఆర్వీ అసోసియేట్స్ మరియు ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా రూపొందించిన నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రతి ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, లాభనష్టాలపై క్షుణ్ణంగా సమీక్షించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల,



అన్నారం బ్యారేజ్‌ల పునరుద్ధరణకు అవసరమైన ఎస్పీటీ, పెర్మిబిలిటీ పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. బోర్ల ప్రక్రియలో రాయి వచ్చినప్పటికీ ఐదు మీటర్ల లోతు వరకు డ్రిల్లింగ్ చేయాలని సూచించారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నియమించిన సమన్వయ కమిటీ క్షేత్రస్థాయిలో ఉంటూ టైంలైన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# జోరుగా ధాన్యం కొనుగోళ్లు

**పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, అందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదించిన 8,525 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయని మంత్రి వివరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఐకేపీ ఆధ్వర్యంలో 2,623 కేంద్రాలు, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు, ఇతర సహకార సంస్థల ద్వారా మరికొన్ని కేంద్రాలు పని చేస్తున్నాయి. అన్ని జిల్లాల్లో దాదాపు 43,000 మంది శిక్షణ పొందిన సిబ్బంది ఈ కొనుగోళ్లలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇప్పటివరకు మంగళవారం నాటికి సుమారు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తయిందని, సేకరించిన ధాన్యంలో దొడ్డు, సన్న రకాలుగా విభజించి సేకరణ కొనసాగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సేకరించిన ధాన్యాన్ని



వెంటవెంటనే మిల్లులకు తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 6,500 లారీలను అందుబాటులో ఉంచగా, ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం మిల్లులకు చేరింది. రైతులకు చెల్లింపుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించగా, ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆటోమేటెడ్ డ్రైయర్లు, క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు మరియు టార్పాలిన్లను అందుబాటులో ఉంచారు. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచడం వల్ల కొనుగోళ్లు ఎక్కడా నిలిచిపోకుండా సాగుతున్నాయి. వరి ధాన్యంతో పాటు ఇతర పంటల కొనుగోళ్లు కూడా ఊపందుకున్నాయి. ఈ సీజన్‌లో 43.20 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి అంచనాలు ఉండగా, ఇప్పటివరకు 3.46 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయి. దీని ద్వారా రూ. 830.69 కోట్ల విలువైన కొనుగోళ్లతో 64,779 మంది రైతులు లబ్ధి పొందారు. అలాగే 30,220 మెట్రిక్ టన్నుల శనగలు, 3,492 మెట్రిక్ టన్నుల పొద్దుతిరుగుడు పంట సేకరణ కూడా పూర్తయ్యింది. అన్ని జిల్లాల్లో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా, రైతులకు తక్షణ చెల్లింపులు అందేలా ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో హైనెకెన్ గ్లోబల్ సెంటర్

**ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**ఐటీ, ఫైనాన్స్ రంగాల్లో వేలాది మందికి ఉపాధి..**

**76 వేల చదరపు అడుగుల్లో భారీ కార్యాలయం**

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీగా గుర్తింపు పొందిన హైనెకెన్, హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' పేరుతో తన ప్రతిష్టాత్మక కేంద్రాన్ని బుధవారం ప్రారంభించింది. దాదాపు 76 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం కేవలం కార్యాలయంగానే కాకుండా ఫైనాన్స్, డిజిటల్, టెక్నాలజీ మరియు అనలిటిక్స్ వంటి కీలక రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా సేవలను అందించే ఒక వ్యూహాత్మక కేంద్రంగా పనిచేయనుంది. ఈ కేంద్రం ఏర్పాటుతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడనున్నాయి. ప్రస్తుతం ఈ సంస్థలో సుమారు 300 మందికి పైగా నిపుణులకు ఉపాధి లభించగా, రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను 1600కు పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ బ్రూయింగ్ రంగంలో 150 ఏళ్లకు పైగా ఘనచరిత్ర కలిగిన హైనెకెన్ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 190కి పైగా దేశాల్లో మార్కెట్ ఉంది. ఇప్పటికే 70కి పైగా దేశాల్లో 165 కంటే ఎక్కువ బ్రూవరీలను కలిగి ఉన్న ఈ దిగ్గజ సంస్థ, హైదరాబాద్‌ను తన గ్లోబల్ సర్వీసెస్ కోసం ఎంచుకోవడం తెలంగాణ ఐటీ రంగం సాధించిన మరో విజయంగా భావిస్తున్నారు.





# పంచాయితీ అధికారులకు పదోన్నతులు

**తెలంగాణ సర్కార్ పచ్చజెండా**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ అధికారుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. గ్రామ పంచాయతీ అధికారుల పదోన్నతులకు తెలంగాణ సర్కార్ పచ్చ జెండా ఊపింది. జూనియర్ అసిస్టెంట్లు, జీపీవోలకు 60:40 నిష్పత్తిలో సీనియర్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని నిర్ణయించింది. జిల్లా స్థాయిలో రొటేషన్ పద్ధతిలో ఈ పక్రియ సాగనుంది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 12 నుంచి అమలులోకి రానున్నాయి. దీనివల్ల వేలమంది అధికారులకు లబ్ది చేకూరడమే కాకుండా, గ్రామాల్లో పాలన మరింత పటిష్టం కానుంది. అధికారులు వెంటనే ఈ పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# బెంగాల్‌లో రికార్డు స్థాయి పోలింగ్

- మమత మళ్లీ 'దీదీ' అనిపిస్తుందా?
- టీఎంసీ వర్సెస్ బీజేపీ
- హోరాహోరీ పోరులో ఎగ్జిట్ పోల్స్ భిన్నాభిప్రాయాలు
- ముస్లిం ఓటర్లు, మహిళా సెంటిమెంట్ టీఎంసీకి బలం
- బెంగాలీ పౌరుషం విజయం సాధిస్తుందా?

**కోల్‌కతా/న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సరికొత్త చరిత్ర నమోదైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అత్యధిక పోలింగ్ శాతం నమోదైన ఎన్నికలుగా ఇవి రికార్డుల్లోకెక్కాయి. పోలింగ్ బుధవారం ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై మళ్లింది. అయితే ఈ ఫలితాలు కూడా రాష్ట్రంలో అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. కొన్ని సంస్థలు బీజేపీకి అధికారం దక్కుతుందని అంచనా వేయగా, మరికొన్ని సర్వేలు మమతా బెనర్జీ నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం ఖాయమని స్పష్టం చేస్తున్నాయి.

**సర్వేల విభిన్న అంచనాలు**

ప్రముఖ సర్వే సంస్థ 'చాణక్య స్ట్రాటజీ' అంచనాల ప్రకారం.. బీజేపీ 150-160 స్థానాలతో మేజిక్ ఫిగర్‌ను దాటుతుందని, టీఎంసీ 130-140 స్థానాలకే పరిమితం కావచ్చని పేర్కొంది. అదేవిధంగా 'పీమార్క్' సర్వే కూడా బీజేపీకి 150-175 స్థానాలు దక్కుతాయని అంచనా వేసింది. అయితే, క్షేత్రస్థాయి విశ్లేషణలకు పెట్టింది పేరైన 'పీపుల్స్ పల్స్' మాత్రం బెంగాల్ ఓటరు మరోసారి మమత వైపే మొగ్గు చూపినట్లు వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం టీఎంసీ 177-187 స్థానాలను కైవసం చేసుకుని బంపర్ మెజారిటీ సాధిస్తుందని, బీజేపీ 95-110 స్థానాలకే పరిమితం కావచ్చని తేలింది. టీఎంసీ కూటమికి 46.5 శాతం ఓట్లు లభిస్తాయని ఈ సంస్థ పేర్కొంది.

**టీఎంసీకి కలిసివచ్చిన అంశాలు**

పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం, రాష్ట్రంలోని 35 శాతానికి పైగా ఉన్న ముస్లిం ఓటర్లు బీజేపీని వ్యతిరేకిస్తూ మూకుమ్మడిగా టీఎంసీ వైపు నిలిచారు. ముఖ్యంగా 112 స్థానాల్లో ముస్లిం ఓటర్లు కీలకంగా మారారు. దీంతో పాటు టీఎంసీ ప్రవేశపెట్టిన 'లక్కీ భండార్' పథకం మహిళలను మమతా బెనర్జీ వైపు మళ్లించడంలో విజయవంతమైంది. బీజేపీ ప్రయోగించిన జాతీయవాదం కంటే దీదీ పండించిన 'బెంగాలీ సెంటిమెంట్' ప్రజల్లోకి బలంగా వెళ్లిందని విశ్లేషకులు భావిస్తున్నారు. దళితులు, ముస్లింలు టీఎంసీకి అండగా నిలవగా, ఓబీసీ ఓట్లు మాత్రం ఇరు పార్టీల మధ్య చీలిపోయాయి.

**బీజేపీకి ప్రతికూలమైన 'సర్' అంశం**

'సర్' ద్వారా సుమారు 90 లక్షల ఓట్లు తొలగించడం బీజేపీకి భారీ ప్రతికూలతగా మారింది. తమ పౌరహక్కులు,




రేషన్ కార్డులు పోతాయన్న భయం ఓటర్లలో నెలకొనడం వల్ల మాతూస్ సామాజిక వర్గం కూడా బీజేపీకి దూరమైనట్లు సర్వేలో వెల్లడైంది. క్షేత్రస్థాయిలో బీజేపీకి బలమైన కార్యకర్తల యంత్రాంగం లేకపోవడం, మమతకు సరితూగే రాష్ట్ర స్థాయి నాయకుడు ఎవరూ లేకపోవడం కూడా ఆ పార్టీకి మైనస్ అయ్యింది. గతంలో కాంగ్రెస్‌కు 25 ఏళ్లు, కమ్యూనిస్టులకు 35 ఏళ్ల పాటు అధికారం కట్టబెట్టిన బెంగాల్ ప్రజల ఓర్పు, సహనాన్ని బట్టి చూస్తే, ఈసారి కూడా టీఎంసీకి నాలుగోసారి పట్టం కట్టే అవకాశాలే మెండుగా కనిపిస్తున్నాయి. ఏదేమైనా, ఈ ఎగ్జిట్ పోల్స్ ప్రాథమిక అంచనాలు మాత్రమేనని, అసలు ఫలితాలు మే 4న ఈసీ ప్రకటించే వరకు ఉత్కంఠ కొనసాగుతుందని రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు.

# మండలంలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

### - టాపర్ గా నిలిచిన భైరి మనస్విని

**ధర్మారం, ఏప్రిల్ 29 ప్రజాదివాస్** దవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ధర్మారం మండలం 99.3 శాతం ఉత్తీర్ణత సాధించి అద్భుత ప్రతిభ కనబరి చిందని మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సంవత్సరం మండలం నుండి మొత్తం 710 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా, వారిలో 705 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో 173 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విభాగంలో పత్తిపాక ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని భైరి మనస్విని 570 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. పెరుకపల్లి, మల్లాపూర్, పత్తిపాక, కటికెనపల్లి, కొత్తూరు, దొంగతుర్తి, నర్సింహులపల్లి, రచ్చపల్లి ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులను, తల్లిదండ్రుల ను ప్రత్యేకంగా అభినందించారు. ఇక ధర్మారం ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి పదవ తరగతి విద్యార్థుల సంఖ్య మొత్తం 94 ఉండగా, 94 మంది ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించారు. వి.సంజన 564, ఎం..సౌమ్య 562 మార్కులు సాధించి మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారు. అలాగే 34 మంది



విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థిని

### - పిల్లమర్రి సాయి శివానికి అభినందనల వెల్లువ

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 29ప్రజాదివాస్ )** మండలంలోని మల్యాల పరిధిలోగల ఆదర్శ పాఠశాల లోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని పిల్లమర్రి సాయి శివాని పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 571 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.అదే పాఠశాల కు చెందిన మరో విద్యార్థినులు



ఐలి జ్ఞానిక -- 562 మార్కులు, జిల్లెల కీర్తన -- 526 మార్కులు, వెలిశాల అక్షయ -- 524 మార్కులు సాధించి తమ ప్రతి భను చాటారు.నిరుపేద కుటుంబానికి చెందిన సాయి శివాని తల్లిదండ్రులు విజ యలక్ష్మి, రాములు వారసంతలో అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయల వ్యాపారం చేస్తూ తమ కుమార్తెను ఉన్నత విద్య కోసం చదివిస్తున్నారు.ఈ సందర్భంగా సాయి శివాని మాట్లాడ ుతూ,"తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చేందుకు ఐఏఎస్ లక్ష్యం గా కష్టపడి చదువుతాను" అని తెలిపింది. మండల విద్యాధికారి సిరిమల మహే ష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల పోచయ్య యాదవ్ విద్యార్థినిని అభి నందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు .సాయి శివానికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు

# పది ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన వర్ధాపురం జడ్.పి. ఉన్నత పాఠశాల

### - స్కూల్ ఫస్ట్ మాలోతు అనూష -536



ఎం. అనుష



ఎం. లక్ష్మి



ఎం. నితీన్

**హుజూర్ నగర్: ఏప్రిల్ 29 ప్రజాదివాస్** పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వరదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు బుధవారం చెప్పారు. పాఠశాల విద్యార్థిని మాలోతు అనుష(మంచ్యా తండా ) 536/600 మార్పులు సాధించి స్కూల్ ఫస్ట్ నిలిచారు. స్కూల్ సెకండ్ మాలోతు లక్ష్మి (మంచ్యా తండా)456/600, స్కూల్ థర్డ్ మెరుగు నితిన్ (వర్ధా పురం)446/600 మార్కులు సాధించారు. పబ్లిక్ పరీక్షలకు హాజరైన మొత్తం విద్యార్థులు 14 మంది. ఫలితాల్లో 14 మంది ఉత్తీర్ణత సాధించినారు. పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 1).మాలోతు అనూష 536,2). మాలోతు లక్ష్మి 456,3). మెరుగు నితిన్ 446 అమరారపు కీర్తన 329, సపావత్ సురేష్ 351, రూప విగ్నేష్ 379, సౌదా సోతు హర్షిత 438, సౌదా సోతు వరుణ్ 389, రూపావత్ చరణ్ 370, రూపావత్ శ్రావణి 430, మాలోతు సైదా 420, సపావత్ శ్యామ్ 363, కేతావత్ సాయికుమార్ 409, రుపావత్ కోటేష్ 389, 14 మంది ఉత్తీర్ణత సాధించారు. పది ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు రావడం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్య క్రమశిక్షణ ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి కారణమని ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు తెలిపారు.

# నాంపల్లి శివారులో ఘోర ప్రమాదం: లారీ, బైక్ ఢీకొని వ్యక్తి దుర్మరణం



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 29** వేములవాడ మున్సిపల్ పరిధిలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాంపల్లి శివార ులోని కరీంనగర్ - సిరిసిల్ల ప్రధాన రహదారిపై వేగంగా వచ్చిన లారీ, బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఉదయం పూటే ఈ విషాద ఘటన జరగడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# కాంగ్రెస్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం మంత్రి పొంగులేటి

### - ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజాదివాస్** కాంగ్రెస్ పరిపాలనకు ప్రజలుబ్రహ్మరథం పడుతున్నారని పాలేరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచి మండలం కొక్య తండా గ్రామం లో బానోత్ మంగమ్మ ఇందిరమ్మ నూతన గృహంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం, గ్రామపంచాయ తీలలో రహదారుల విస్తరణకు నిధులు తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ఇతర రాష్ట్రాలకు తెలం గాణ ఆదర్శం గా మారిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చూసి ప్రతిపక్షాలు చూసి ఓర్లేక చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభి వృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఎన్నికలు ఏమైనా కాంగ్రెస్ కు ఓటేసి సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన దాక్షతకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నార న్నారు. అంచల



ంచె లుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హాలవత్ హిరియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లిలో వైభవంగా శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణం.. పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి మండలం/ప్రజాదివాస్ ఏప్రిల్ 29** చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ సీతారాముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం




### - మండల టాపర్ గా బూస ప్రణవి జడ్పీహెచ్ఎస్ నామాపూర్


### - విద్యార్థులను అభినందించిన అధ్యాపక బృందం

**ముస్తాబాద్/ ఏప్రిల్ 29 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు మండల టాపర్ గా బూస ప్రణవి 576. మార్కులతో జిల్లా పరిషత్ హై స్కూల్ నామాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ముస్తాబాద్ 100% ఉత్తీర్ణత ఎన్ వైష్ణవి 556 కె అక్షిత 555 ఎస్ రాకేష్ 546 కే అక్షయ 545 కే శ్రీనిశా 545 ముస్తాబాద్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ బాలుర 100% ఉత్తీర్ణత ఏ వర్షిత 571 ఎం సాయిరాం 568 బి భవిత 557 కే ఓంకార్ 556 కే శ్రీహర్ష 554 కేజీబీవీ ముస్తాబాద్ 100% ఉత్తీర్ణత వి లాస్య 550 ఆర్ భవన 549 ఎన్ రీతిక 546 ఎన్ నందిని 540 కే పవధాన్య 540 మార్కులతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పలువురు విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులను ప్రధానో పాధ్యాయులు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు



# పదో తరగతి ఫలితాల్లో సర్కారు బడుల సత్తా:



### 573 మార్కులతో లహరిక ప్రభంజనం!

**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 29** ఈరోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో వేములవాడలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలల కీర్తిని చాటారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మహాత్మ జ్యోతిబాపూలే బిసి గర్ల్స్ పాఠశాల (రెసిడెన్షియల్) విద్యార్థిని లహరిక 573 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. అలాగే పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మోర్షన్ నాన్ రెసిడెన్షియల్ విభాగంలో 567 మార్కులతో సత్తా చాటారు. వీరిద్దరూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో టాపర్లుగా నిలిచి చరిత్ర సృష్టించారు. వారి అద్భుత ప్రతిభపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రమశిక్షణతో కూడిన చదువు, పట్టుదల ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివి కూడా గొప్ప విజయాలు సాధించవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారు. టాపర్లుగా నిలిచిన లహరిక మరియు మోర్షన్‌లను పలువురు ప్రముఖులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# వేములవాడ రూరల్: పదవ తరగతి ఫలితాల్లో అనుపురం ప్రభుత్వ పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత

**విద్యార్థులకు సర్పంచ్ షేర్ల రాజేశ్వరి మల్లేశం దంపతుల అభినందనలు**



**వేములవాడ ప్రజాదివాస్ ఏప్రిల్ 29** ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అనుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 96 శాతం ఫలితాలతో పాఠశాల ముందంజలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విట్టల్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ ఘనత సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రమేష్, దేవేందర్, మానువాడ శంకర్, కామినీ రవీందర్, కే రజిత, రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల సాధించిన ఈ గొప్ప విజయంపై స్థానిక గ్రామ సర్పంచ్ షేర్ల రాజేశ్వరి మల్లేశం దంపతులు ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడం గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో పైచదువుల్లో కూడా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థిని

**- పిల్లమర్రి సాయి శివానికి అభినందనల వెల్లువ**

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 29ప్రజాదివాస్** మండలంలోని మల్యాల పరి ధిలోగల ఆదర్శ పాఠశాల లోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూని యర్ కాలేజ్ విద్యార్థిని పిల్ల మర్రి సాయి శివాని పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 571 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచి ంది.అదే పాఠశాల కు చెందిన మరో విద్యార్థినులు ఐలి జ్ఞానిక -- 562 మార్కులు, జిల్లెల కీర్తన -- 526 మార్కులు, వెలిశాల అక్షయ -- 524 మార్కులు సాధించి తమ ప్రతి భను చాటారు.నిరుపేద కుటుంబానికి చెందిన సాయి శివాని తల్లిదండ్రులు విజ యలక్ష్మి, రాములు వారసంతలో అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయల వ్యాపారం చేస్తూ తమ కుమార్తెను ఉన్నత విద్య కోసం చదివిస్తున్నారు.ఈ సందర్భంగా సాయి శివాని మాట్లాడ ుతూ,“తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చేందుకు ఐఏఎస్ లక్ష్యం గా కష్టపడి చదు వుతాను” అని తెలిపింది. మండల విద్యాధికారి సిరిమల మహే ష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల పోచయ్య యాదవ్ విద్యార్థినిని అభి నందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు .సాయి శివానికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు

# హత్య కేసులో నలుగురు నిందుతులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్ష

**- నేరం చేస్తే శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



**ముస్తాబాద్/ ఏప్రిల్ 29 ప్రజా దివాస్** ముస్తాబద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 6,000/- జరిమానా విధిస్తూ బుధవారం సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినంది ంచారు.కేసు వివరాలు.ముస్తాబాద్ మండలం బద్నకల్ గ్రామానికి చెందిన కస్తూరి రాంరెడ్డి మరియు కస్తూరి కరుణాకర్ రెడ్డి ఇద్దరి మధ్య వ్యవసాయ భూమి సరిహద్దుల గురించి గొడవలు జరుగుతుండేవి వాటిని మనసులో పెట్టుకొని ఎలాగైనా కస్తూరి కర్ణాకర్ రెడ్డిని చంపాలని కస్తూరి రాంరెడ్డి అతని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం తేదీ 27.12.2020 రోజున కరుణాకర్ రెడ్డి తన పొలంలో పని చేసుకుంటుండగా కస్తూరి రాంరెడ్డి అతని భార్య మంజుల, ఇద్దరు కుమారులు వెంకటేశ్ , మహేష్ లు అక్కడికి చేరుకుని నలుగురు కలసి కరుణాకర్ రెడ్డి ని గొడ్డలితో నరికి,కట్టెలతో కొట్టి చంపినారు.ఇట్టి కేసులో మృతిని సోదరి పద్మా పిర్యాదు మేరకు ముస్తాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి నిందుతులను రిమాండ్ కి తరలించారు.అప్పటి సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ నాయక్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 14 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడైన ఘా1 శీ ఘా4 లకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని ,శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్,అశ్విన్,అప్పటి సి.ఐ లు సర్వర్,ఉపేందర్, మొగిలి, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ దేవేందర్ ప్రస్తుత సి.ఐ నాగేశ్వరరావు,ఎస్.ఐ గణేష్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# వేములవాడ: పలు సమస్యలపై హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జిని కలిసిన నూతన కార్యవర్గం





**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 29** వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలపై బుధవారం న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షులు పిట్టల మనోహర్ ఆధ్వర్యంలో కార్యవర్గం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి గౌరవ తుకారాంజిని హైకోర్టులో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యవర్గం వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను న్యాయమూర్తికి విన్నవించడం జరిగింది. దానికి న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం గౌరవ హైకో ర్టు న్యాయమూర్తులు లక్ష్మణ్ని, ఈవి వేణుగోపాల్ని, శ్రీనివాసులని, టీఎస్ఎల్ఎస్ఎ మెంబర్ సెక్రటరీ పంచాక్షరిని, బార్ కౌన్సిల్ మెంబర్స్ పొన్నం అశోక్ గౌడ్, రఘునాథ్, చంద్రకళ, కిరణ్ కుమార్ జి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్ష ులు సురేందర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్,కోశాధికారి జెట్టి శేఖర్, సీనియర్ ఈసీ సభ్యులు కటకం జనార్ధన్ జూనియర్స్ సభ్యులు ఉల్లెందుల అనిల్ పాల్గొన్నారు.




# నర్సింగాపూర్ పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ: వ్యక్తిపై కేసు నమోదు




**చందుర్తి మండలం/ప్రజాదివాస్ ఏప్రిల్ 29** చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి, తప్పుడు పత్రాలతో మోసానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్.ఐ. జె. రమేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులకు ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నాగుల తిరుపతి అనే వ్యక్తి తన ఇంటిపై బ్యాంకు రుణం హౌసింగ్ లోన్ పొందాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో లోన్ కోసం అవసరమైన ఇంటి ధ్రువీకరణ పత్రాలపై నర్సింగాపూర్ పంచాయతీ కార్యదర్శి కళాజ్యోతి సంతకాన్ని నిందితుడు ఫోర్జరీ చేశాడు. అంతేకాకుండా, తన స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామ పంచాయతీకి సంబంధించిన నకిలీ స్టాంపులను కూడా సృష్టించి అధికారులను, బ్యాంకు ప్రతినిధులను ఉద్దేశపూర్వకంగా మోసం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి కళాజ్యోతి, తన సంతకాన్ని మరియు కార్యాలయ ముద్రలను దుర్వినియోగం చేసిన తిరుపతిపై చర్యలు తీసుకోవాలని చందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి దరఖాస్తు మేరకు నిందితుడు నాగుల తిరుపతితో పాటు, ఈ మోసంలో అతనికి సహకరించిన ఇతర వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.ఐ. రమేష్ వివరించారు. ప్రభుత్వ అధికారుల సంతకాలను, ముద్రలను ఫోర్జరీ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనకు ప్రజలు బ్రహ్మారథం మంత్రి పొంగులేటి

**- ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి**



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజాదివాస్** కాంగ్రెస్ పరిపాలనకు ప్రజలుబ్రహ్మరథం పడుతున్నారని పాలేరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచి మండలం కొక్య తండా గ్రామం లో బానోత్ మంగమ్మ ఇందిరమ్మ నూతన గృహంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, రేషన్ దుకా ణాల్లో సన్న బియ్యం, గ్రామపంచాయ తీలలో రహదారుల విస్తరణకు నిధులు తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ఇతర రాష్ట్రాలకు తెలం గాణ ఆదర్శం గా మారిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చూసి ప్రతిపక్షాలు చూసి ఓరో లేక చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభి వృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఎన్నికలు ఏమైనా కాంగ్రెస్ కు ఓటేసి సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన దాక్షతకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నార న్నారు. అంచల ంచె లుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ వెళు _న్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హలవత్ హిరియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.